ఆష్టా గ్రామంలో..



ఖానాపూర్‌లోని శ్రీరాంనగర్‌లో..



బాసరలో శ్రీరాముడి శోభాయాత్ర



ముధోల్‌లో శోభాయాత్రలో ఎమ్మెల్యే



కమనీయం.. రాములోరి కల్యాణం

- రామనామస్మరణతో మార్మోగిన ఆలయాలు
- కల్యాణంలో ముధోల్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు
- తరలివచ్చిన భక్తజనం
- శ్రీరాముడి విగ్రహ శోభాయాత్ర



ముధోల్‌లో శ్రీరాముని ఊరేగింపు



చామన్‌పెల్లిలో ఎమ్మెల్యే సతీమణి కవితారెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. రాములోరి కల్యాణంతో అంతటా పులకించిపోయింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. రామనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. కడెం మండలకేంద్రంతోపాటు సారంగపూర్, లింగాపూర్, అంబారిపేట్, నర్సింగాపూర్‌లోని రామాలయాల్లో జరిగిన కల్యాణ మహోత్సవంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేశ్‌రాథోడ్, బీఆర్‌ఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ సైతం పాల్గొని పూజలు చేశారు.

- కుంటాల మండలం కల్లూరు సాయిబాబా ఆలయంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల్లో హనుమాన్ స్వాములు, యువకులు శ్రీ సీతారామాంజనేయ ఉత్సవ మూర్తులను ఊరేగించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.
- సారంగపూర్ మండలం జామ్ గ్రామంలోని పట్టాభిరామాలయం నుంచి శ్రీరాముడి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా తయారు చేయించిన 20 అడుగుల శ్రీరాముడి విగ్రహంతో హిందూ వాహినీ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. అడెల్లి మహాపోచమ్మ ఆలయం నుంచి స్వర్ణ రామాలయానికి, జామ్ పట్టాభిరామాలయానికి దేవాదాయ శాఖ తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. జామ్‌లోని పట్టాభిరామాలయం వద్ద కేఎస్‌ఆర్(కోర్వ నవీన్, రామక్రిష్టారెడ్డి) ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.
- ముధోల్‌లో ప్రత్యేక వాహనంలో రాముని విగ్రహాన్ని ఉంచి బాజాభజంత్రీలతో ఊరేగించారు. అనంతరం నిర్వహించిన శోభాయాత్రలో ఎమ్మెల్యే రామరావుపాటిల్ పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి నృత్యాలు చేశారు. ముధోల్‌లో సీఐ మల్లేశ్, ఎస్సై సంజీవ్ ఆధ్వర్యంలో 40మంది బందోబస్తులో పాల్గొన్నారు.
- లక్ష్మణచాంద మండలం కనకాపూర్, పీచర, వడ్యాల్, చామన్‌పెల్లిలోని రామాలయాల్లో సీతారాముల కల్యాణం జరిగింది. ముందుగా ఉత్సవ విగ్రహాలను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. చామన్‌పెల్లిలో జరిగిన వేడుకల్లో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సతీమణి కవితారెడ్డి, కుమార్తె సన్విత అల్లుడు రోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.



సారంగపూర్: జామ్‌లోని పట్టాభి రామాలయంలో కల్యాణాన్ని జరిపిస్తున్న పండితులు



భైంసారూరల్: కామోల్‌లో..



కుంటాలలో..



సోన్: లెఫ్ట్ పోచంపాడ్ రామాలయంలో..



పట్టువస్త్రాలు తీసుకొస్తున్న అడెల్లి ఆలయ అర్చకుడు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ రవి



దస్తురాబాద్: రేవోజీపేటలోని హరిహర ఆలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



భైంసాటౌన్: శ్రీరాముడి చిత్రపటానికి పూజలు చేస్తున్న భక్తులు



దిలావర్‌పూర్‌లో..



చామన్‌పెల్లిలో భక్తులు



కుభీర్‌లోని శివాలయంలో..



సారంగాపూర్: కల్యాణానికి హాజరైన భక్తులు

క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని 33 కేవీ లైన్ మరమ్మతు కారణంగా గుండంపల్లి ఎక్స్‌రోడ్ సబ్ స్టేషన్, గుండంపల్లి న్యూ సబ్ స్టేషన్ పరిధిలోని నసీరాబాద్, రాంపూర్, దర్యాపూర్, చర్లపల్లి, టెంబుర్ని, దిలావర్‌పూర్ మండలంలోని గుండంపల్లి, సమందర్‌పల్లి, రత్నాపూర్ కాండ్లి, టోల్ ప్లాజాలకు సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ డి.శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని కోరారు.

మజ్జిగ పంపిణీ

బాసర: శ్రీరామనవమి సందర్భంగా బాసరలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న యువకులు, భక్తులు, పోలీసులకు బాసర శ్రీ వాసవి రెస్టారెంట్ ఆధ్వర్యంలో మజ్జిగ వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సుమారు 500 మందికి వీటిని అందజేశారు.

హనుమాన్ చాలీసా పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న హనుమాన్ స్వాములు

సారంగపూర్: మండలంలోని ఆలూరు గ్రామంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని 25 ఏళ్లు హనుమాన్ మాలధారణ చేసిన గురుస్వామి తోట భోజన్న ఆదివారం భక్తులకు హనుమాన్ ఛాలీసా, పారాయణం, హనుమాన్ పూజావిధానాలను వివరించే పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పుస్తకాల పంపిణీతోపాటు తోటి మాలధారులతో హనుమాన్ ఆలయంలో పూజలు అనంతరం వారికి భిక్ష ఏర్పాటు చేశారు. హనుమాన్ స్వాములు హాజరయ్యారు.

పానీయం.. ఎంతో ప్రత్యేకం

కడెం: కడెం సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రతీఏటా జరిగే శ్రీరామనవమి వేడుకల్లో భక్తులకు బెల్లం పానీయం అందించడం ఆనవాయితీగా వస్తుంది. బెల్లం, ఓమాతో తయారు చేసే పానీయాన్ని భక్తులకు పంపిణీ చేస్తారు. ఆదివారం శ్రీరామనవమి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు సతీశ్‌రెడ్డి చేయించిన బెల్లం పానీయాన్ని ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్, ఏఎంసీ చైర్మన్ భూషణ్, తదితరులకు పంపిణీ చేశారు.



పానీయం తాగుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

సన్న బియ్యం పంపిణీ

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే), బాబాపూర్ గ్రామాల్లో నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, కనకాపూర్‌లో రేషన్‌షాపుల్లో స్థానిక నాయకులు ఆదివారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరాజు, మాజీ సర్పంచ్ రాజేందర్, ముత్తన్న, నాయకులు శంకర్, ప్రమోద్, నారాయణ, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరులో లబ్ధిదారులకు సన్నబియాన్ని కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కనకాపూర్‌లో పంపిణీ ప్రారంభిస్తున్న నాయకులు

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించారు. నాయకులు పాపెన్ రాజేశ్వర్, చెన్న మహేశ్, లంబాడి గజేందర్, నాకిడి నవీన్, సయ్యద్ సలీమ్, శంకర్, కొత్తూరు లస్మయ్య పాల్గొన్నారు.

గజ్జలమ్మ దేవికి పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీగజ్జలమ్మ దేవికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గజ్జలమ్మ, ముత్యాలమ్మ మహాలక్ష్మి అమ్మవార్లకు అభిషేకం, అలంకరణ, అర్చన, హారతి, పల్లకిసేవలో భక్తులు పాల్గొన్నారు. తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనం నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పద్మశాలి సంఘం కార్యవర్గం

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలో శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోనే నర్సయ్య, ఉపాధ్యక్షులుగా భోగ భూమన్న, ప్రధాన కార్యదర్శిగా మామిళ్ల లింగయ్య, సంయుక్త కార్యదర్శిగా కోడూర్ సందీప్, కోశాధికారిగా కస్తూరి రాజు, సభ్యులుగా ఆడెపు ముత్యం, కోడూర్ చంద్రశేఖర్, కోడూర్ లక్ష్మణ్, గాజుల నారాయణ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన సంఘ భవన నిర్మాణంపై చర్చించారు.

పదోన్నతిపై ఇరిగేషన్ ఉద్యోగి బదిలీ



సత్యనారాయణ

కడెం: కడెం ప్రాజెక్ట్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పదోన్నతిపై బదిలీ అయ్యారు. గత ఇరవై ఏళ్లుగా వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రాజెక్ట్ విధులు నిర్వహించిన ఆయనకు జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(జేటీవో)గా పదోన్నతి వచ్చింది. నిర్మల్ ఎస్‌ఈ కార్యాలయంలో జేటీవోగా విధుల్లో చేరనున్నారు.

పరామర్శ

కుంటాల: మండలంలోని అంబుగామ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సుదర్శన్ పటేల్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం బీఆర్‌ఎస్ సమన్వయ కమిటీ సభ్యురాలు డాక్టర్ పడకంటి రమాదేవి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట నాయకులు ఉన్నారు.

బీజేపీ ఆవిర్భావ వేడుకలు

భైంసాటౌన్/సారంగపూర్/కడెం/బాసర/కుంటాల/ఖానాపూర్/కుభీర్/సోన్/నర్సాపూర్(జి)/భైంసారూరల్/లోకేశ్వరం: జిల్లావ్యాప్తంగా ఆదివారం బీజేపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. భైంసాలోని ఎస్ఎస్ కాటన్‌లో ఆదివారం ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సారంగపూర్ మండలంలోని మలక్‌చించోలి, యాకర్‌పెల్లి, సారంగాపూర్ తదితర గ్రామాల్లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. మండల అధ్యక్షుడు కాల్వ నరేశ్, నాయకులు ఉన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా అధ్యక్షుడు రితేశ్‌రాథోడ్ అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ అధ్వర్యంలో కడెంలో ఆదివారం జరిగిన ఆవిర్భావ వేడుకల్లో వేడుకల్లో పాల్గొన్నారు. నాయకులు రమణారెడ్డి, రవీందర్ రెడ్డి, కృష్ణ, నగేశ్, శ్రీరాం, తిరుమల్, రంజిత్, తదితరులు ఉన్నారు. బాసరలోని బస్టాండ్ వద్ద పార్టీ జెండాను బీజేపీ మండల అధ్యక్షుడు సాయినాథ్ పటేల్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ సతీశ్‌రావు, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్, శంకర్, మనోహర్ రావు, నర్సింగరావు, జాదవ్ మారుతి పటేల్, శీను యాదవ్, జలంధర్, దేవిదాస్ పాల్గొన్నారు. కుంటాల మండలంలోని లింబా(కె), సూర్యాపూర్, ఓలా, అందాకూర్ లో జరిగిన వేడుకల్లో మండల ప్రధాన కార్యదర్శి సూర్యవంశీసాయి, మాజీ ఎంపీటీసీ రవి పాల్గొన్నారు. ఖానాపూర్‌తోపాటు మండలంలోని గ్రామాల్లో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకలకు జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సీనియర్ బీజేపీ నాయకులను సన్మానించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో నాయకులు అంకం మహేందర్, ఆకుల శ్రీనివాస్ ఉన్నారు. కుభీర్ బస్టాండ్ వద్ద నాయకులు కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, మండల అధ్యక్షుడు దత్తాత్రి ఉన్నారు. సోన్‌తోపాటు ఆయా గ్రామాల్లో పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు గంగారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ నరేష్, నర్సారెడ్డి, బూత్ అధ్యక్షులు గణేశ్, నరసయ్య, రంజిత్, నర్సయ్య, సంతోష్, రాజేశ్వర్, శ్రీనివాస్, అమత్, రాజు, అన్వేష్, రాజు, పోశెట్టి పాల్గొన్నారు. నర్సాపూర్(జి)లో పార్టీ ఆవిర్భావ వేడుకల్లో సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు నరేందర్, జిల్లా కార్యదర్శి రాజేందర్ పాల్గొన్నారు. భైంసా మండలం దేగాంలో పార్టీ జెండాను మండల అధ్యక్షురాలు సుష్మారెడ్డి ఆవిష్కరించారు. నేతలు కిష్టయ్య, చంద్రకాంత్, భోజారాం, లింగన్న పాల్గొన్నారు. లోకేశ్వరంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో భరతమాత చిత్రపటాలకు పూ లమాల వేశారు. మండల కన్వీనర్ సాయన్న, నా యకులు జయసాగర్‌రావు, రాజశేఖర్, నల్ల రమేశ్, భూమేశ్, సాయన్న, పృథ్వీ, రవీందర్, రాజేశ్వర్ ఉన్నారు.



సోన్‌లో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

తాజా మొర్రిపండ్లు..!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో దొరికే సీజనల్ మొర్రి పండ్లు నోరూరిస్తున్నాయి. ప్రకృతి సిద్ధంగా లభించే వీటిలో పోషకాలు, మినరల్స్, విటమిన్స్ పుష్కలంగా లభిస్తాయని వైద్యులు, వృక్షశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. గుండ్రని గోలిసైజులో ఉండే పండ్లు కాయలుగా ఉన్నప్పుడు ఆకుపచ్చ రంగులో, పండిన తర్వాత నల్ల గా ఉంటాయి. ఏటా ఉగాది -శ్రీరామనవమి రోజులలో ఈ పండ్లు లభ్యమవుతుంటాయి. కాగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌లో ఆదివారం మొర్రిపండ్లు కనిపించాయి. - నిర్మల్‌ఖిల్లా



ఆలయాల అభివృద్ధికి కృషి

కుంటాల: ఆలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మె ల్యే రామారావు పటేల్ పేర్కొన్నా రు. మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయ ఆవరణలో గుప్తమహారాజ్ ఆలయ నిర్మాణాని కి ఆదివారం భూమిపూజ చేశారు. ఆలయ అభివృద్ధి కోసం రూ.40 లక్షలు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేయించానని, మరో 15 లక్షలు ఆలయ అభివృద్ధి కోసం మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావుపటేల్, నాయకులు జీవీ రమణారావు, వెంగల్‌రావు, చిన్నారెడ్డి, సుదర్శన్ పటేల్, గంగాధర్, పసుల నవీన్, సుధాకర్, సుదర్శన్‌పటేల్, గజేందర్, గంగయ్య పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్